ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.10.07.2025 సమయం.1810 గంటలు

ముఖ్యాంశాలు

1. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలపై ప్రముఖ టాలీవుడ్ సినీ తారలు, టెలివిజన్ నటులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, తదితర ప్రముఖులతో సహా 29 మందిపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ - కేసులు నమోదు చేసింది.
2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలో జరుగుతోంది.
3. ఫోర్జరి, మోసం, నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై నేర దర్యాప్తు విభాగం CID - హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ HCA అధ్యక్షుడితో సహా మరో ఇద్దరిని అరెస్టు చేసింది.
4. "రాజ భాష స్వర్ణ జయంతి వేడుకలను హైద్రాబాద్ గచ్చిబౌలిలోని జి.ఎమ్.సి బాలయోగి ఇండోర్ స్టేడియంలో రేపు నిర్వహించనున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు.

ED-BETTING

బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలపై టాలీవుడ్ సినీ తారలు, టెలివిజన్ నటులు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లు, ఇతర ప్రముఖులతో సహా 29 మందిపై ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేసులు నమోదు చేశారు. పంజగుట్ట, మియాపూర్, సైబరాబాద్, సూర్యాపేట్, విశాఖపట్నంలో ఐదు వేర్వేరు ఎఫ్.ఐ.ఆర్ లు నమోదైన దృష్ట్యా ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మనీల్యాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసింది. యూట్యూబర్లు  జంగ్లీ రమ్మీ, ఏ-23, జీత్ విన్, పరిమ్యాచ్, లోటస్-365, మరికొందరు అనుమానితులు పెద్ద ఎత్తున మనీ ల్యాండరింగ్ కు పాల్పడ్డారని అనుమానిస్తున్నారు. ఈ బెట్టింగ్ గేమ్ లో టాలీవుడ్ నటులు దగ్గుపాటి రానా, ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, టీవి – మీడియాకు చెందిన అనన్య నాగెళ్ల, సిరి హనుమంత, శ్రీముఖి తదితరులు, డిజిటల్ క్రియేటర్స్ హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, రీతు చౌదరి, బండారు శేషయాని సుప్రిత, ఇక యూట్యూబ్ ఛానల్ లో లోకల్ బాయ్ నాని, కిరణ్ గౌడ్, మేనేజ్మెంట్ బృందాలు ఈ బెట్టింగ్ ప్లాట్ వేదికల్లో వున్నారు. ఈ బెట్టింగ్ గేమ్ లో మూడు కోట్ల రూపాయలకు పైగా నష్టపోయిన ఒక బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది.

PN

సచివాలయం

హైదరాబాద్ లోని సచివాలయంలో - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం జరుగుతోంది.  రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల విషయంతో సహా పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని జులై 25వ తేదీ లోగా ఖరారు చేసి ప్రకటించాలని - తెలంగాణా హైకోర్టు -

ప్రభుత్వానికి ఇచ్చిన గడువు సమీపిస్తున్న నేపథ్యంలో - ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

పిఎస్

CID-HCA

ఫోర్జరి, మోసం, నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై నేర దర్యాప్తు విభాగం - హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ HCA కు చెందిన ముగ్గురు అధికారులను అరెస్టు చేసింది. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ధరం గుర్వారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు CID – HCA అధ్యక్షుడు జగన్మోహనరావు, కోశాధ్యక్షుడు శ్రీనివాసరావు, CEO సునీల్ కానేటి, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర యాదవ్, ఆయన భార్య కవితను నిన్న ప్రశ్నించింది. HCA అధ్యక్షుడు జగన్మోహనరావు... రాజేంద్రయాదవ్, ఆయన భార్య కవిత సహాయంతో శ్రీచక్ర క్రికెట్ క్లబ్ కు సంబంధించిన పత్రాలపై, గౌలిపుర క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణాయాదవ్ సంతకాలను ఫోర్జరి చేసి, మోసానికి పాల్పడినట్లు సిఐడి అధికారులు గుర్తించారు.

PN

KUMARASWAMY

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి ఈ నెలలో మన రాష్ట్రాన్ని సందర్శించి, రాష్ట్రంలో మూతపడిన కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - CCI, స్పాంజ్ ఐరన్ ఇండియా – SIIL పునరుద్ధరణకు గల అవకాశాలను సమీక్షిస్తారు. నిన్న న్యూఢిల్లీలో తనను కలిసిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ఈ విషయం చెప్పారు. ఆదిలాబాద్ లోని CCI, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని SIIL సంస్థల పునరుద్ధరణపై సమగ్ర నివేదికను అందజేయాలని, ఒక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి – కేంద్ర ప్రభుత్వం

సాధ్యమైనంత పూర్తి మద్దతు, సహకారం అందజేస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని రాష్ట్ర ఐటి మంత్రిత్వ శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

PN

KCR

మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి బి.ఆర్.ఎస్ అధ్యక్షులు చంద్రశేఖరరావు ఈ వారంలో రెండవసారి ఈ ఉదయం సోమాజిగూడాలోని యశోద ఆసుపత్రిలో చేరారు. ఆయన కిడ్నీ పని తీరును పరీక్షించేందుకు సంబంధిత వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినట్టు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ నెల 3వ తేదీన ఆయనకు తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రిలో చేర్చారు. అప్పుడు ఆయనకు బ్లడ్ షుగర్ చాలా ఎక్కువగాను, సోడియం స్థాయిలు చాలా తక్కువుగా వున్నాయని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

PN

**BREAK**

ఆకాశావాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

NITI AAYOG

రాష్ట్రాల్లో శాస్త్ర, సాంకేతిక మండళ్లను పటిష్ట పరిచే ప్రణాళికను నీతి ఆయోగ్ ఈరోజు న్యూఢిల్లీలో ఆవిష్కరించింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్, నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ భేరి, నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ కె.వి.సారస్వత్ ఈ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ ప్రణాళిక - శాస్త్ర, సాంకేతిక రంగంలో అంతరాలను తొలగించి మెరుగైన అవకాశాలను, అవసరమైన సంస్కరణలను - ప్రస్తుత ప్రాంతీయ వినూత్న అధునాతన విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి అనుసంధానం చేస్తుంది.

NSD

NIMS

హైదరాబాద్ లో రెండు రోజుల క్రితం కల్తీ కల్లు సేవించి, నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 31 మంది బాధితుల్లో 27 మంది పరిస్థితి నిలకడగా ఉందని, నలుగురికి చికిత్సలో భాగంగా డయాలసిస్ జరుగుతున్నదని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. నిపుణులైన వైద్య బృందం పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలిస్తోందని, బాధితులకు అవసరమైన అన్ని విధాల వైద్య సహాయం అందజేస్తోందని నిమ్స్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

PN

మహబూబ్ నగర్ – సౌండ్ బైట్

వాతావరణం లో వచ్చిన మార్పుల వల్ల వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంపత్ సూచించారు.

Byte: డాక్టర్ సంపత్

స్ట్రింగర్ మహబూబ్ నగర్

HINDI

"రాజ భాష స్వర్ణ జయంతి వేడుకలు దక్షిణ సంవాద్" పేరిట హైద్రాబాద్ లో రేపు గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాజ్య భాష విభాగం జాయింట్ సెక్రటరీ మీనాక్షి జోలీ తెలిపారు. ఈ రోజు హైద్రాబాద్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో మీనాక్షి జోలి మాట్లాడుతూ, దక్షిణ సంవాద్ కార్యక్రమం గచ్చిబౌలిలోని జి.ఎమ్.సి బాలయోగి ఇండోర్ స్టేడియంలో రేపు జరుగుతుందని,

ఈ కార్యక్రమంలో భాగంగా గోల్డెన్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలను సన్మానిస్తారని చెప్పారు. ప్రతిష్టాత్మకంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్, రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హైదరాబాద్ పిఐబి అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, తదితరులు హాజరవుతారని చెప్పారు.

MSM/RNU/HYD

ఆపరేషన్ ముస్కాన్

ఆపరేషన్ ముస్కాన్ ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్. బి గితే పేర్కొన్నారు. రాజన్న సిరిసెన్నెల జిల్లా పోలీస్ కార్యలయంలో అపరేషన్ ముస్కాన్ టీమ్, అన్ని శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ - జిల్లాలో ఉన్న పరిశ్రమలు, హోటల్స్, వ్యాపారసముదాయాలు, గోదాములు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టిలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

WEATHER

రాష్ట్రంలో రాగల 24 గంటల్లో అనేక జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, మిగతా అన్ని జిల్లాల్లోను బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

PN

**ED-BETTING:** The Enforcement Directorate (ED) has registered an Enforcement Case Information Report (ECIR) against 29 individuals, including Tollywood actors, television hosts, social media influencers, and YouTubers, for allegedly promoting illegal betting applications in breach of the Public Gambling Act, 1867. The action comes under the Prevention of Money Laundering Act (PMLA), following five separate FIRs registered in Panjagutta, Miyapur, Cyberabad, Suryapet, and Visakhapatnam. The case revolves around paid promotions for platforms such as Junglee Rummy, A23, JeetWin, Parimatch, Lotus365, and others suspected to be involved in large-scale money laundering. Those named in the ECIR include actors Rana Daggubati, Prakash Raj, Vijay Devarakonda, Manchu Lakshmi, Praneetha, and Nidhi Agarwal; TV and media personalities like Ananya Nagella, Siri Hanumanthu, Sreemukhi among others. Digital creators including Harsha Sai, Bayya Sunny Yadav, Tastyteja, Rithu Chowdhary, Bandaru Sheshayani Supritha and the YouTube channel 'Local Boy Nani'. Kiran Goud and the management teams behind the betting platforms have also been named. Some of the promotions were reportedly disguised as entertainment or social service, drawing public ire and triggering police complaints from individuals who claimed to have suffered financial losses. Following one complainant alleging a loss of over 3 crore rupees after being influenced by YouTube adverts featuring these personalities the ED took up the case. PN 20

**CID-HCA:**The Crime Investigation Department (CID) announced arrest of three officials of Hyderabad Cricket Association (HCA) in a case involving forgery, cheating, criminal breach of trust and misappropriation of funds. Based on a complaint by Dharam Guruva Reddy, general secretary of Telangana Cricket Association, CID questioned HCA president Jagan Mohan Rao, Treasurer Srinivas Rao, CEO Sunil Kante, General secretary Rajender Yadav and his wife Kavita yesterday. CID officials noticed that Jagan Mohan Rao, with help of Rajender Yadav and his wife Kavitha forged documents related to Sri Chakra Cricket Club and falsely presented it as belonging to Gowlipura Cricket Club by forging signature of its president Krishna Yadav. This was done to enable Jagan Mohan Rao to fraudulently take charge as its president," CID said in a statement.PN11

**IND- ENG TEST:** In Test Cricket, the third test match of Anderson-Tendulkar Trophy is underway between India and England at the Lord's, London. England skipper Ben Stokes won the toss and opted to bat first. Hosts England were _______ for _________ , when reports last came in. The five-match series is currently level at 1-1, following England's five-wicket victory at Headingley and India's commanding 336-run win at Edgbaston. NSD 6

**NIMS:** The Nizam's Institute of Medical Sciences (NIMS) today released a health bulletin informing that of the 31 patients admitted to NIMS two days ago following consumption of illicit toddy 27 patients were clinically stable and under observation. While four patients were undergoing dialysis as part of their ongoing management. All necessary medical care is being provided. The situation is being closely monitored by the expert multispecialty team, according to NIMS medical superintendent. PN 6

**HINDI:** Department of Official Language of Union Home Affairs, is organising the Golden Jubilee Celebration in Hyderabad tomorrow. Addressing a Press conference in Hyderabad today,Department of Official Language , Joint Secretary, Dr. Meenakshi Jolly informed the event is in continuation of event held in New Delhi on 26th June. She said "Dakshin Samvad" will be held tomorrow at GMC Balayogi Indoor Stadium at Gachibowli. She said as part of celebrations, winners of various sports competitions organized for Golden Jubilee year will be felicitated. Union Minister of Coal and Mines, Kishan Reddy, will be Chief Guest while Special Guests include Deputy Chairman of the Rajya Sabha Harivansh, Union Minister of State for Home Affairs Nityanand Rai. Deputy Chief Minister of Andhra Pradesh Pawan Kalyan, she added. Shruti Patil, IIS, Additional Director General, PIB Hyderabad and others were present. MSM/RNU/HYD 12

**WEATHER:** Thunderstorm accompanied with Lightning Very likely to occur at isolated places in many districts of Telangana in the next 24 hours . Strong surface winds very likely to prevail at isolated places in ALL districts of Telangana. Same situation prevails tomorrow. PN 4

**NITI AAYOG:** NITI Aayog launched a roadmap for strengthening state science and technology councils today in New Delhi. Union Minister for Science and Technology Dr Jitendra Singh along with NITI Aayog Vice Chairman Suman Bery, and Dr V K Saraswat, member of NITI Aayog, launched this. According to the Niti Aayog, this roadmap outlines a strategic vision for strengthening the role and functioning of state S&T councils across India. It captures the structural gaps, opportunities, and reform priorities necessary to transform state S&T Councils into robust enablers of regional innovation, scientific advancement and sustainable development. It calls for a comprehensive blend of structural reforms, capacity-building efforts, and strategic partnerships to enhance the effectiveness and responsiveness of these Councils. NSD 11

**KUMARASWAMY:** Union Minister for Steel and Heavy Industries H.D. Kumaraswamy will visit Telangana this month to review functioning of central public sector undertakings in the State and examine the possibilities of reviving the Cement Corporation of India (CCI) and

Sponge Iron India (SIIL) units. The Union Minister conveyed this to State IT Minister Sridhar Babu who met him in New Delhi yesterday. The Union Minister also convened a review meeting for revival of the units and instructed the officials to submit a comprehensive report to initiate revival measures of CCI unit in Adilabad and SIIL unit in Paloncha, Bhadradri Kothagudem district. The Union Minister assured full support from Central government in line with objectives of Telangana government, IT Minister's office said in a press release. PN 11

**KCR:** Former Chief Minister and Bharat Rashtra Samithi (BRS) president Chandrashekar Rao was admitted to Yashoda Hospital, Somajiguda this morning, marking his second hospitalisation in a week. According to hospital sources, Chandrasekhar Rao was brought in for creatinine tests to assess kidney functioning. An official medical bulletin is awaited. This follows his earlier admission on July 3, when he was hospitalised after developing a fever. At the time, a statement from the hospital had said that preliminary investigations revealed high blood sugar and low sodium levels. PN 8

**HEADLINES**

1. The Enforcement Directorate (ED) registers case against 29 individuals, including Tollywood actors, television hosts, social media influencers, and YouTubers, for allegedly promoting illegal betting applications.
2. CID arrests Hyderabad Cricket Association president and two others in a case involving forgery, cheating, criminal breach of trust and misappropriation of funds.
3. Golden Jubilee Celebration of Raja Bhasha event "Dakshin Samvad" will be held tomorrow at GMC Balayogi Indoor Stadium at Gachibowli. Union Minister Kishan Reddy to be the Chief guest.
4. NITI Aayog launches a roadmap for strengthening S&T councils in States in New Delhi.

**ORDER**

ED BETTING – CID HCA – HINDI - KUMARASWAMY – KCR -

**BREAK**

NIMS – NITI AAYOG – WEATHER – IND ENG TEST – KOTWAL HOUSE OTHER ITEMS IF ANY...